**<u>INSTC (అంతర్జాతీయ ఉత్తర దక్షిణ రవాణా కారిడార్) – భారత్ నుండి రష్యా కు వేగవంతమైన కారిడార్</u>**

మే 18, 2017

భారత్ నుండి రష్యా వెళ్ళే INSTC-ఎక్స్ప్రెస్ కారిడార్ అంశం పై లబ్దిదారుల సమావేశం ఫారెన్ సర్వీస్ ఇనిస్టిట్యూట్ లో మే 18, 2017 న 1100 గంటలకు జరిగింది. FSI లోని ఈ సమావేశములో దౌత్యవర్గాల నుండి సభ్యులు, సరుకు రవాణాదారులు, పాత్రికేయులు, అనేక మంత్రాలయల నుండి ప్రతినిధులు, ఫారెన్ సర్వీస్ ఇనిస్టిట్యూట్ అధికారులు మరియు ఉద్యోగులు ఉన్నారు. ఆన్ లైన్ ద్వారా యురేసియా ప్రాంతములోని భారత రాయబార కార్యాలయాల సభ్యులు, ICWA మరియు వాణిజ్య సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశములో ప్రారంభ ఉపన్యాసాలు MEA లో సంయుక్త కార్యదర్శి (యురేసియా) శ్రీ GV శ్రీనివాస్ మరియు న్యూ ఢిల్లీ లోని రష్యన్ ఎంబస్సీ లో కౌన్సెల్లోర్ (పోలిటికల్) Mr. అలెక్షే పోగొనిన్ ఇచ్చారు. సమావేశములో ఫెదేరేషన్ ఆఫ్ ఫ్రైట్ ఫార్వార్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (FFFAI) నుంచి శ్రీ శంకర్ షిండే మరియు IDSA (ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్) నుండి శ్రీ బాలచంద్రన్, శ్రీ బెహుర మరియు అంబాసిడర్ స్తోబ్దన్ ముఖ్య వక్తలుగా వ్యవహరించారు. INSTC లో అవకాశమున్న మార్గాలు, దాని పలుకుబడి, అభివృద్ధి మరియు INSTC కు తోడుగా ఉండే విధంగా చభహార్ పోర్ట్ యొక్క ఉపయుక్త వాడుక మరియు మధ్య ఆసియా కు కనెక్టివి అందించుట, బహు-తరహా రవాణా విధానానికి సంబంధించిన పద్ధతులు మరియు అవరోధాలు, ముందుకు దారి, TIR కన్వెంషన్ లో చేరాలన్న భారత్ నిర్ణయం మరియు దానికి ముందుకు అనగా e-TIR లో వున్న లాభాలు వగైరా అంశాలపై చర్చ కేంద్రీకృతమైంది.

దీని తరువాత కళింగ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ (KMSC), భుభనేశ్వర్ వారు, భారత్ మరియు రష్యా ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70వ సంవత్సరాలు అయిన సందర్భంగా జరుగుతున్న వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా భారత్ నుండి రష్యాకు జరగనున్న మోటార్ ర్యాలీ పై ఒక ప్రెసెంటేషన్ చేశారు. ఈ మోటార్ ర్యాలీ పై మరిన్ని వివరాలు త్వరలో తమ వెబ్ సైట్ పై వుంచుతామని కళింగ మోటర్స్ వారు తెలిపారు.

న్యూ ఢిల్లీ
మే 18, 2017